# వృద్ధురాలి హత్య ..

**మృతదేహం వద్ద సెల్ఫీలు దిగి ఆనందం**

**పోలీసుల అదుపులో అనుమానితులు..!**

చర్లపల్లి, ఏప్రిల్ 15 :అద్దె విషయంలో మందలించిందనే కోపంతో వృద్ధురాలిని హత్య చేశాడు. ఆపై మృతదేహంపై నృత్యం చేసిన సెల్ఫీ వీడియోలను స్నేహితులకు పంపించి ఆనందం పొందాడు. ఈ సంఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన పుట్టు చౌదరి కమలాదేవి(70) దంపతులు కాప్రా సర్కిల్ , హెచ్‌బీకాలనీ డివిజన్, కృష్ణానగర్‌కు వచ్చి జీవిస్తున్నారు. గత పది సంవత్సరాల క్రితం కమలాదేవి భర్త పుక్‌రాజ్ చౌదరి మృతి చెందాడు. కమలాదేవికి పిల్లలు లేకపోవడంతో ఒంటరిగా ఉంటూ రెండు షెట్టర్లు, ఇంటి అద్దె డబ్బులతో జీవిస్తుంది. కాగా.. తన నివాసంలో అద్దెకుంటున్న ఓ యువకుడిని అద్దె విషయం లో కమలాదేవి మందలించింది. అప్పటి నుంచి కమలాదేవిపై అగ్రహంతో ఉన్న సదరు యువకుడు ఆమెను హత్య చేసేందు కు పథకం పన్నాడు. ఈ నెల 11న ఇంట్లో ఒంటరిగా ఉన్న కమలాదేవిని సదరు యువకుడు తలపై బాది హత్య చేసి.. మృత దేహం వద్ద నృత్యం చేస్తూ సెల్ఫీలు, వీడియోలు తీసి తన స్నేహితులకు పంపించాడు. ఆపై కమలాదేవి ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమెను చీరతో ఉరివేసి ఇంటికి తాళాలు వేసి పారిపోయాడు. సోమవారం ఇంటి నుంచి దుర్వాస న రావడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు తలుపులు పగులకొట్టి చూడగా కుళ్లిన స్థితిలో మృతదేహం ఉంది. వెంటనే ఆమె బంధువులకు సమాచారం అందించారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని ..సీసీ కెమెరాల ఆధారంగా ముగ్గురు అనుమానితులను అ దుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది.

# ఇద్దరు అక్కాచెల్లెళ్ల ఆత్మహత్య..

మారేడ్‌పల్లి, ఏప్రిల్ 15: ఇద్దరు అక్కాచెల్లెళ్లు మానసిక స్థితి సక్రమంగా లేక అనారోగ్యానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటన కార్ఖానా పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం...కార్ఖానాలోని మనో వికాస్ నగర్ శ్రీనిధి అపార్ట్‌మెంట్ బీ బ్లాక్ నాలుగో అంతస్థులో అవివాహితులైన మీనా చంద్రన్ (59), వీణా చంద్రన్ (60) లు అక్కా చెల్లెళ్లు నివాసం ఉంటున్నారు. అనారోగ్య సమస్యలతో పాటు మానసిక స్థితి సక్రమంగా లేకపోవడంతో ఈ నెల 11న లోపల గడియ వేసుకొని గుర్తు తెలియని విషం తాగి ఆత్మహత్య చేసుకున్నారు. గది నుంచి దుర్వాసన వస్తుండడంతో అపార్టుమెంట్ వాసులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. మారేడ్‌పల్లి లో ఉంటున్న మరో సోదరి సాధనను రప్పించి తలుపులు తెరిచారు. మృతి చెందిన ఇరువురు మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. వారి తండ్రి చంద్రన్ రిటైర్డు ఆర్మీ ఉద్యోగి కాగా అతను మృతి చెందడంతో .. గత కొన్నేండ్లుగా అతని పింఛన్ డబ్బులతో జీవనం గడుపుతున్నట్లు సోదరి పోలీసులకు వెల్లడించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

**PUBLIC NOTICE**

The general public, banks and financial institutions of private and public are hereby put on notice that, our client **M/s. Sampreet HK Infra LLP**, Hyderabad is holding entire construction and development rights of the subject land admeasuring Ac.2-15 gts. situated in Sy. No. 10 & 12 of Kompally Village, Qutbullapur Mandal, Medchal-Malkajgiri District by virtue of Memorandum of Understanding dated 14-10-2023 entered into with its Pattadars i.e. **Smt. A. Yadamma and others** and also the MOU entered into with **Sri M. Prabhakar Reddy S/o Sri M. Chenna Kesava Reddy and Sri T. Chakradhar Rao S/o. Late Narahari Rao** and the same are subsisting and binding on all as on this date.

In execution of the said rights and in view of the orders passed in AS No.521 of 2011 pending on the file of High Court, Telangana, our client is intending to proceed further in terms of the aforesaid two MOUs. Therefore, general public, banks and financial institutions of private and public, if have any valid objections, may write to us, not later than 7 days from the date of this notice, failing which it is deemed that, no claim or objection exists.

**P. PRATAP, Advocate**
#. 8-2-120/86/9, 303, 3rd Floor, G.K. Time Square, Opp. Vamshiram ONE, Road No. 2, Banjara Hills, Hyderabad-500034.

# డబుల్ ఇండ్లు ఇప్పిస్తామంటూ మోసం

**ఆర్డీవో సంతకాలు ఫోర్జరీతో పట్టాలు**

**రూ.20 లక్షలు వసూలు..**

**పోలీసులకు బాధితుల ఫిర్యాదు**


జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వచ్చిన బాధితులు

బంజారాహిల్స్, ఏప్రిల్ 15: గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కొన్ని ఖాళీగా ఉన్నాయని, వాటిని ఇప్పిస్తానంటూ డబ్బులు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఒడిశా నుంచి సుమారు 20 ఏండ్ల కిందట బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి జూబ్లీహిల్స్ పీఎస్ పరిధిలోని వెంకటగిరిలో నివాసం ఉంటున్న సంకర్షన్ దాస్ ప్లంబర్‌గా పనిచేస్తుంటాడు. గతంలో బంజారాహిల్స్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో పనిచేస్తున్న సమయంలో అక్కడ ఆఫీస్ బాయ్‌గా పనిచేసిన ఎ.నాగరాజురెడ్డి అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. తనకు జీహెచ్‌ఎంసీ హెడ్ ఆఫీసులో పని చేస్తున్న ప్రదీప్‌రెడ్డి అనే వ్యక్తి తెలుసని, అతడికి ఉన్న పరిచయాలతో రాజేంద్రనగర్, మల్కాజిగిరి తదితర ప్రాంతాల్లో గత ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో ఖాళీగా ఉన్న వాటిని అలాట్ చేయిస్తానని నమ్మించాడు. ఒక్కో ఇంటికి రూ.4లక్షలు ఖర్చవుతుందని, అడ్వాన్స్‌గా రూ.2లక్షల చొప్పున ఇవ్వాలని చెప్పాడు. దీంతో గత ఏడాది ఏప్రిల్‌లో రూ.1.5 లక్షలు చెల్లించిన సంకర్షన్ దాస్ తనతో పాటు పనిచేస్తున్న మరో పది మందికి కూడా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇప్పించాలని కోరాడు. దీంతో వారందరికీ ఇండ్లు ఇప్పిస్తానంటూ ప్రదీప్‌రెడ్డిని పరిచయం చేశాడు. గత ఏడాది సెప్టెంబర్‌లో ఒక్కొక్కరి వద్ద నుంచి రూ.2లక్షల వరకు వసూలు చేసిన నాగరాజురెడ్డి, ప్రదీప్‌రెడ్డి కొన్ని నెలల తర్వాత వారికి పట్టాలు ఇచ్చాడు. రాజేంద్రనగర్, మల్కాజిగిరి మండలాల పరిధిలో ఇండ్లు వచ్చాయంటూ ఆనందంతో ఇటీవల ఆయా ప్రాంతాలకు వెళ్లి చూడగా.. వారికి ఇచ్చిన పట్టాలు బోగస్ అని తేలింది. రాజేంద్రనగర్, మల్కాజిగిరి ఆర్డీవోల సంతకాలు ఫోర్జరీ చేసినట్లు గుర్తించిన బాధితులు అక్కడి అధికారులను సంప్రదించగా.. తాము ఎలాంటి పట్టాలు జారీ చేయలేదని స్పష్టం చేశారు. దీంతో మంగళవారం పలువురు బాధితులు సీపీఎం జూబ్లీహిల్స్ నియోజకవర్గం కార్యదర్శి సాయి శేషగిరిరావుతో కలిసి జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులు నాగరాజురెడ్డి, ప్రదీప్‌రెడ్డి తమ వద్ద నుంచి సుమారు రూ.20లక్షలు వసూలు చేశారని, తమతో పాటు పెద్దసంఖ్యలో బాధితులు ఉన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో పోలీసులు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం నేత సాయిశేషగిరిరావు మాట్లాడుతూ.. ప్రతి బస్తీలో డబుల్‌బెడ్‌రూమ్, ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అనేక మోసాలు జరుగుతున్నాయని, సమగ్రమైన విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# ఇంజన్‌లో మంటలు..కాలి బూడిదైన బైక్



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 15: ఒక్కసారిగా ద్విచక్ర వాహనం లో మంటలు చెలరేగి కొద్దిసేపట్లోనే పూర్తిగా దగ్ధమైంది. వాహనదారుడు అదృష్టవశాత్తు వాహనాన్ని రోడ్డుపైనే వదిలి ప్రాణాలు కాపాడుకున్నాడు. ఈ సంఘటన గచ్చిబౌలిలో మంగళవారం చోటుచేసుకుంది. కర్నూల్ నంద్యాల ప్రాంతానికి చెందిన సయ్యద్ కేపీహెచ్‌బీ కాలనీలో నివాసముంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా ప నిచేస్తున్నాడు. మంగళవారం ఉదయం కేపీహెచ్‌బీ కాలనీలోని ఇంటి నుంచి తన పల్సర్(ఎన్‌ఎస్ 200)పై కార్యాలయానికి బయలుదేరాడు. మార్గమధ్యలో గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌కు సమీపంలో చేరుకోగానే ఇంజన్ వద్ద ఒక్కసారిగా మంటలు రావడం తో వెంటనే బైక్‌ను ఆపి.. కిందకుదిగాడు. మంటలు పెద్ద ఎత్తున వ్యాపించి ద్విచక్ర వాహనం పూర్తిగా ఖాళీ బూడిదైంది. సమాచారం అందుకున్న వట్టినాగులపల్లికి చెందిన అగ్నిమాపక శాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు.

# మనస్తాపంతో యువతి..

ఎల్బీనగర్, ఏప్రిల్ 15: సరూర్‌నగర్ పీఎస్ పరిధిలోని దిల్‌సుఖ్‌నగర్ మధురాపురికాలనీ శ్రీ సాయిరాం హాస్టల్‌లో ఆదివారం రాత్రి మల్లేశ్వరి అనే యువతి ఆత్మహత్య చేసుకుంది. ప్రేమించిన యువకుడు నెల రోజుల క్రితం మరో యువతిని పెళ్లి చేసుకోవడంతో మనస్తాపంకు గురై ఆత్మహత్య చేసుకున్నట్లు సూసైడ్‌కు ముందు మెసేజ్ చేసింది. మల్లీశ్వరి నిమ్స్ హాస్పిటల్‌లో స్టాఫ్‌నర్స్‌గా చేస్తూ దిల్‌సుఖ్‌నగర్‌లోని హాస్టల్‌లో ఉంటుంది. మల్లీశ్వరి స్వగ్రామం నిడమనూరు మండలం, బొక్కనంతల పాడు కాగా.. అదే గ్రామానికి చెందిన యువకుడితో కొన్ని సంవత్సరాలుగా ప్రేమ వ్యవహారం నడుస్తున్న క్రమంలో ఇరు కుటుంబాలు వీరి పెళ్లికి అంగీకరించక పోవడంతో గత నెలలో సదరు యువకుడు మరో యువతిని పెళ్లి చేసుకున్నాడు. దీంతో మనస్తాపానికి గురైన మల్లీశ్వరి ఆదివారం హాస్టల్ బాత్రూమ్‌లో అధిక మోతాదులో మత్తు మందు ఇంజెక్షన్ తీసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆత్మహత్య కు ముందు తన చావుకు కారణమైన 9 మంది పేర్లు మెసేజ్ చేసినట్లు సమాచారం. ఘటనపై సరూర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మల్లీశ్వరి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఆ యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.

# పెండ్లి చేసుకుంటానని లైంగికదాడి..

- గర్భం దాల్చడంతో ముఖం చాటేశాడు..
- నిందితుడు అరెస్ట్


*బొల్లం ఏసుదాసు డేవిడ్ (ఫైల్ )*

దుండిగల్, ఏప్రిల్ 15: తనతో పాటు సోషల్ మీడియా క్యాంపైనర్‌గా పనిచేస్తున్న యువతిని లోబర్చుకుని పలుమార్లు లైంగికదాడికి పాల్పడగా గర్భం దాల్చింది. దీంతో బాధిత యువతి పెండ్లి చేసుకోవాలని కోరగా అతను ముఖం చాటేశాడు. బాధితురాలి తల్లి ఫిర్యాదుతో బాచుపల్లి పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... భద్రాద్రి– కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందుకు చెందిన బొల్లం సంజీవరావు కొడుకు బొల్లం ఏసుదాస్ డేవిడ్ (43) ఉపాధి కోసం నగరానికి వలస వచ్చి, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి లోని మల్లంపేటలో కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. వృత్తిరీత్యా ఫొటోగ్రాఫర్ గా పనిచేసే డేవిడ్.. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వద్ద సోషల్ మీడియా క్యాంపైనర్ గా పనిచేస్తున్నాడు. అదే సమయంలో అక్కడే తనతో పాటు పనిచేస్తున్న యువతి(21) పై మనసు పడ్డాడు. యువతిని మాయ మాటలతో వలలో వేసుకుని.. పెళ్లి చేసుకుంటానని నమ్మించి పలుమార్లు లైంగికదాడికి పాల్పడ్డాడు. ఇటీవల యువతి పరీక్షలు చేయించగా 4 నెలల గర్భవతి అని తేలింది. దీంతో బాధితురాలు తనను పెళ్లి చేసుకోవాలని డేవిడ్‌ను కోరగా తప్పించుకు తిరుగుతున్నాడు. దీంతో తాను మోసపోయానని గ్రహించిన యువతి తల్లిదండ్రులకు విషయం చెప్పగా బాధితురాలు తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

**దుండిగల్ పీఎస్‌లో జీరో ఎఫ్ఐ ఆర్**

కాగా.. బాధితురాలు, నిందితుడు ఇద్దరు మల్లంపేటలోనే నివాస ఉంటుండడంతో బాధితురాలి తల్లి ఈ నెల 13న దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే ఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరగడంతో జీరో ఎఫ్ఐఆర్‌ను నమోదు చేసిన దుండిగల్ పోలీసులు అనంతరం కేసును బాచుపల్లి పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. దీంతో పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించడంతో మంగళవారం డేవిడ్ ను రిమాండ్‌కు తరలించారు. కాగా నిందితుడు డేవిడ్‌కు భార్య తో పాటు పెండ్లీడుకు వచ్చిన కూతురు, కొడుకు ఉన్నారని పోలీసులు పేర్కొన్నారు.

# విధుల్లో క్రమశిక్షణతో పనిచేయాలి

**దీక్షాంత్ పరేడ్‌లో అడిషనల్ డీజీపీ శ్రీనివాసరావు**


శిక్షణలో ప్రతిభ కనబర్చిన కానిస్టేబుళ్లకు బహుమతులు అందజేస్తున్న అడిషనల్ డీజీపీ శ్రీనివాసరావు

మేడ్చల్ రూరల్, ఏప్రిల్ 15: పోలీసులు సమయాన్నే దైవంగా భావించి, సంక్షేమమే పరమావధిగా పనిచేయాలని అడిషనల్ డీజీపీ, తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ వీవీ శ్రీనివాసరావు ఉన్నారు. మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలోని కండ్లకోయ పరిధిలో గల మేడ్చల్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న 142 మంది కానిస్టేబుళ్లకు దీక్షాంత్ పరేడ్ కార్యక్రమాన్ని మంగళవా రం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన అడిషనల్ డీజీపీ మాట్లాడుతూ.. పో లీస్ విధుల్లో క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. వృత్తిలో సమయాన్ని దైవం గా భావించి క్రమశిక్షణతో ముందుకు సాగినప్పుడే ప్రజల మన్ననలు పొందుతారని అన్నారు. తెలంగాణ పోలీస్ వ్యవస్థ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. ఇంతకుముందు పోలీస్ సూపరింటెండెం ట్, కళాశాల ప్రిన్సిపాల్ మధుకర్ స్వామి మాట్లాడుతూ.. తొమ్మిది నెలల కఠోర శ్రమ చేసి వంద శాతం ఉత్తీర్ణత సాధించిన కానిస్టేబుళ్లు మంచి నడవడిక, క్రమ శిక్షణతో కూడిన నైతిక విలువలతో బాధ్యతలను నిర్వర్తించి.. రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు చేకూర్చాలని అన్నారు. కార్యక్రమ అనంతరం కళాశాలలో నూతనంగా నిర్మించిన ఫౌంటైన్లు , సైబర్ సెక్యూరిటీ ల్యాబ్, ఫోరెన్సిక్ ల్యాబ్, సీసీ టీవీ లను ప్రారంభించారు. అనంతరం శిక్షణలో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుళ్లకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్ గూడ బెటాలియన్ కమాండెంట్ మురళీకృష్ణ, పోలీస్ ట్రైనింగ్ కాలేజీ డీ ఎస్ పీ లు, శిక్షణ కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణ గాలికి..!

**మారుతున్న ట్రాఫిక్ పోలీసుల వ్యవహారశైలి..**

**తిరిగి ఉమ్మడి రాష్ట్రంలోని పరిస్థితులు..**

**ఖజాన నింపడమే లక్ష్యంగా విధులు..**

సిటీబ్యూరో, ఏప్రిల్ 15 (నమస్తే తెలంగాణ): ట్రాఫిక్ పోలీసుల అత్యుత్సాహంతో ప్రజలు తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారు. ట్రాఫిక్ నియంత్రణను గాలికొదిలేసి ఒకరు చలాన్లు వేస్తుంటే.. మరొకరు చలాన్లు వసూలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. గత పదేండ్లలో తెచ్చుకున్న మంచిపేరును పక్కన పెడుతూ ఉమ్మడి రాష్ట్రంలోని పోలీసింగ్ వ్యవహారశైలిగా తమ వైఖరిని మార్చుకుంటున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కాంగ్రెస్ హయాంలో మ్యాన్‌వల్‌గా రశీదులు ఇస్తూ చలాన్లు వసూలు చేసేవారు. ఆ సమయంలోనూ ప్రజలను చలాన్ల కోసం తీవ్రంగా వేధించిన ఘటనలున్నాయి. ఇలాంటి ఘటనలకు తావులేకుండా ఉండేందుకు గత ప్రభుత్వ హయాంలో ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడే వారిలో మార్పు తేవడం ఒక వైపు.. వారి ఉల్లంఘనలను సాంకేతిక పరంగా గుర్తిస్తూ కెమెరాలు, సీసీ కెమెరాలతో చలాన్లు వేస్తూ గణనీయమైన మార్పులు తెచ్చారు. అయితే.. తిరిగి గత ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చలాన్లతో ఖజాన నింపేసుకోవాలనే ఆలోచనతోనే ట్రాఫిక్ పోలీసులు పనిచేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. సీసీ కెమెరాలు, కెమెరాలు, సెల్‌ఫోన్లు ఇలా ట్రాఫిక్‌లో పనిచేసే ప్రతి ఒక్కరూ చాలాన్లు వేయడంపైనే దృష్టి పెడుతూ, రోజు వారీగా జరిమానాలు విధిస్తున్నారు.

*నిబంధనలు గాలికొదిలేశారు..*

మొండి బకాయిలను వసూలు చేసేందుకు ట్రాఫిక్ పోలీసులు చలాన్ల వసూళ్లకు దిగుతున్నారు. ఎస్సై సమక్షంలో వాహనాలను తనిఖీ చేయాలనే నిబంధనను పక్కన పెట్టేశారు. ఎస్సై లేకున్నా కనీసం ఏఎస్సై స్థాయి అధికారి సమక్షంలోనైనా తనిఖీలు నిర్వహించాలి... అయితే చాలాచోట్ల ఈ నిబంధనలు ఎవరూ పాటించడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. కొందరు ట్రాఫిక్ పోలీసుల అత్యుత్సాహంతో ఉమ్మడి రాష్ట్రంలో ఎల్బీనగర్, వనస్థలిపురం ప్రాంతాల్లో వాహనదారులు తీవ్రంగా గాయపడిన ఘటనలు ఉన్నాయి. తిరిగి కాంగ్రెస్ హయాంలో మరోసారి ఏకంగా బాలానగర్‌లో ట్రాఫిక్ పోలీసులు చలాన్ల వసూళ్లలో భాగంగా ఒక వాహనదారుడి ప్రాణాలు పోవడానికి కారుకులయ్యారనే ఆరోపణలు వస్తున్నాయి.

**ప్రమాదకరంగా తనిఖీలు..**

ట్రాఫిక్ పోలీసులు వాహనాలను తనిఖీ చేసేందుకు విశాలమైన ప్రాంతాన్ని ఎంచుకోవాలి. కానీ మలుపులు ఉన్న చోట, కొన్నిసార్లు బారికేడ్లు పెట్టి మరి వాహనాలను ఆపేస్తున్నారు. దీంతో వేగంగా వచ్చే వాహనాలు ఆకస్మాత్తుగా ఆగడం.. వెనుక నుంచి వచ్చే వాహనాలు వాటిని ఢీకొనడంతో అటూ వాహనదారులకు ఇటూ ట్రాఫిక్ సిబ్బందికి ప్రమాదమేనంటూ పలువురు సూచిస్తున్నారు. వాహనదారులు నిబంధనలు పాటించే విధంగా రోడ్లపై సైన్‌బోర్డులు సక్రమంగా ఏర్పాటు చేయాలి. ట్రాఫిక్ పోలీసులు అతి ఉత్సాహం ప్రదర్శించడంతో ఉమ్మడి రాష్ట్రంలోని పరిస్థితులు తిరిగి కన్పిస్తున్నాయంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ చలాన్లు వేయడం, చాలన్లు వసూలు చేయడమే లక్ష్యంగా కాకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై దృష్టిపెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇంజక్షన్ వికటించి వ్యక్తి మృతి

మెహిదీపట్నం, ఏప్రిల్ 15 : వైద్యుల నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణం బలైంది. ఈ సంఘటన లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....కార్వాన్ భాంజావాడిలో ఉండే ఎల్లయ్య ఆయాసంగా ఉందని లంగర్ హౌస్ హైకేర్ హస్పిటల్‌కు చెక్ అప్ కోసం వచ్చాడు. ఆస్పత్రి వైద్యులు ఈసీజీ చేసిన అనంతరం ఎలాంటి ప్రమాదం లేదని,24 గంటలు అబ్జర్వేషన్ లో పెట్టాలని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ క్రమంలో ఎల్లయ్యకు ఇంజక్షన్ ఇవ్వగా.. అది వికటించడంతో ఆయన ఆరోగ్యం మరింత క్షీణించింది. తమ వద్ద కార్డియో స్పెషలిస్ట్ లేడని వేరే ఆసుపత్రికి తీసుకువెళ్లాలని సూచించారు. కొద్దిసేపట్లోనే ఎల్లయ్య మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న మృతుడి బంధువులు హాస్పిటల్ వద్దకు చేరుకొని ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# టోల్ సిబ్బందిపై ప్రభుత్వ ఉద్యోగి దాడి

బండ్లగూడ, ఏప్రిల్ 15 : రాజేంద్రనగర్ ఔటర్ రింగ్ రోడ్ ఎగ్జిట్ 17 వద్ద ఓ ప్రభుత్వ ఉద్యోగి టోల్ సిబ్బందిపై దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. టోల్ సిబ్బంది, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... తాడ్‌బన్‌కు చెందిన హుస్సేన్ సిద్ధిక్ సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డులో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాడు. సిద్ధిక్.. తన కుటుంబ సభ్యులతో కలిసి రాజేంద్రనగర్ ఔటర్ రింగ్ రోడ్ నంబర్ 17 వద్ద తన కారుకు టోల్ మినహాయింపు ఇవ్వాలని సిబ్బందితో గొడవకు దిగాడు. మీకు టోల్ మినహాయింపు ఉండదు.. డబ్బులు చెల్లించాలని సిబ్బంది కోరారు. దీంతో సిద్ధిక్ కారును పక్క నుంచి పోనిచ్చేందుకు ప్రయత్నించగా.. సిబ్బంది అడ్డుకున్నారు. వెంటనే సిద్ధిక్ కుటుంబ సభ్యులు కారు దిగి వారిపై దాడికి పాల్పడ్డారు. దీంతో టోల్ సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సహజీవనం చేస్తున్న మహిళ కుమార్తెపై లైంగికదాడికి యత్నం : నిందితుడు అరెస్ట్

బంజారాహిల్స్, ఏప్రిల్ 15: సహజీవనం చేస్తున్న మహిళ డెలివరీకి వెళ్లడంతో.. ఆమె కూతురిపై లైంగిక దాడికి ప్రయత్నించిన వ్యక్తిని బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం...ఏపీ, కాకినాడ ప్రాంతానికి చెందిన వ్యక్తి (40) ఎల్‌బీనగర్‌లోని ఓ వాహనాల షోరూమ్‌లో సేల్స్‌మెన్‌గా పనిచేస్తుంటాడు. భార్య వదిలిపెట్టడంతో కుమార్తెతో కలిసి ఇందిరానగర్‌లో నివాసం ఉంటున్నాడు. అతను బంజారాహిల్స్ రోడ్ నం. 2లోని కమలాపురి కాలనీలో కుమార్తెతో కలిసి నివాసం ఉంటున్న మహిళ(33)తో మూడేళ్లుగా సహజీవనం చేస్తున్నాడు. కాగా ఇటీవల సహజీవనం చేస్తున్న మహిళ గర్భం దాల్చడంతో డెలివరీ కోసం పుట్టింటికి వెళ్లింది. కాగా గత కొన్నిరోజులుగా మహిళ కుమార్తె(10)పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాటు ఇంట్లో ఎవరూ లేని సమయంలో లైంగికదాడికి యత్నించాడు. ఈ విషయాన్ని ఇటీవల బాలిక.. తన తల్లికి చెప్పడంతో సోమవారం రాత్రి నిందితుడిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి మంగళవారం అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు.

# పబ్‌లో అశ్లీల నృత్యాలు..

**పోలీసుల దాడి.. అదుపులో 16 మంది యువతులు**

**పరారీలో పబ్ యజమాని, మేనేజర్**

ఎల్బీనగర్, ఏప్రిల్ 15: చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పబ్‌పై ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు దాడులు నిర్వహించి.. 16 మంది యువతులు, డీజే ఆపరేటర్‌ను అదుపులోకి తీసుకుని చైతన్యపురి పోలీసులకు అప్పగించారు. సీఐ వెంకటేశ్వర్ రావు వివరాల ప్రకారం.. స్టేషన్ పరిధిలోని గ్రీన్‌హిల్స్ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా వైల్డ్ హార్ట్స్‌పబ్ నిర్వహిస్తున్నారు. అయితే.. పబ్ లోపలికి ఎంట్రీ ఫ్రీగా యిచ్చి..యువతులను ఎరవేసి ఒక్కొక్కరి నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. పబ్ యజమాని రాము.. పబ్‌కు వచ్చిన యువకుల వద్దకు అమ్మాయిలను పంపి, వారితో డ్యాన్సలు చేయిస్తూ, మద్యం తాగేలా చేసి అధిక బిల్లులు వసూలు చేస్తున్నాడు.యువతులతో అశ్లీల నృత్యాలు చేపిస్తున్నట్లు తేలింది. దీంతో సోమవారం అర్ధరాత్రి పోలీసులు సదరు పబ్‌పై దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా నృత్యాలు చేస్తున్న 16 మంది యువతులను, ఓ డిజే అపరేటర్‌ను అదుపులోకి తీసుకున్నారు. పబ్ యజమాని రాము, మేనేజర్ సంతోష్‌లు పరారీలో ఉన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# హైకోర్టు కాపీయిస్ట్ ఉద్యోగ పరీక్ష మళ్లీ నిర్వహించాలి

**ప్రశ్నాపత్రం ఆలస్యంగా ఇవ్వడంతో అభ్యర్థుల ఆందోళన**


అల్వాల్ లోని పరీక్షా కేంద్రం వద్ద ఆందోళన చేస్తున్న అభ్యర్థులు

మల్కాజిగిరి, ఏప్రిల్ 15: హైకోర్టులో కాపీయిస్ట్ ఉద్యోగ పరీక్ష నిర్వహణలో సమయపాలన పాటించలేదని అభ్యర్థులు ఆందోళన చేశారు. వివరాల్లోకి వెళ్తే.. మం గళవారం తెలంగాణ హైకోర్టులో కాపీయి స్ట్ ఉద్యోగాల కోసం నిర్వహించిన అల్వాల్ లోని ఇయాన్ డిజిటల్ పరీక్షా కేంద్రంలో పదినిమిషాల టైపింగ్ పరీక్షకు రెండు నిమిషాలు ఆలస్యంగా ప్రశ్నాపత్రం ఇచ్చారు. దీంతో పూర్తిస్థాయిలో టైపింగ్ చేయలేకపోయామని పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులు నిరసన వ్యక్తం చేశారు. సుమారు 300 మంది హాజరైన ఈ కేంద్రంలో ఉదయం 9 గంటలకు పరీక్షకు హాజరైన అభ్యర్థులకు 30 నిమిషాలు మాక్ టెస్ట్ అనంతరం ఐదు నిమిషాల విరామం ఇచ్చి మరో ఐదు నిమిషాల పాటు నియమ నిబంధనలు తెలియజేయాల్సి ఉంటుంది. ఈ సమయంలోనే ప్రశ్నాపత్రం ఇవ్వాల్సి ఉండగా.. పది నిమిషాలు పరీక్ష రాయాల్సిన సమయంలోనే ప్రశ్నాపత్రం ఇవ్వడంలో ఆలస్యం జరిగిందని అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేశారు. కొందరికి నిమిషం, మరికొందరికి రెండు నిమిషాల పాటు ఆలస్యం జరిగిందని అ న్నారు. సమయాన్ని వినియోగించుకో లేకపోవడంవల్ల ఉద్యోగ అర్హత సాధించలేక పో తామని వారు పరీక్ష నిర్వాహకుల పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిపి మళ్లీ పరీక్ష నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్థు లు కోరారు. పెద్ద మొత్తంలో అభ్యర్థులు పరీక్షా కేంద్రం వద్ద ఆందోళన చేపట్టడంతో అల్వాల్ పోలీసులు అక్కడకు చేరుకొని అ భ్యర్థులకు నచ్చ చెప్పారు. పరీక్షా కేంద్రం నిర్వాహకులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చర్యలుతీసుకోవాలని కోరారు.

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**PEST CONTROL**



★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-330722

**GOLD FINANCE**



★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-329239

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916, స్పాట్ క్యాష్. NT-330718

**OLD AGE HOME**



★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-336465

**TOURS & TRAVELS**




★మహదేవ టూర్స్: కాశీ యాత్ర: 2 జూన్, 10 డే, Ac స్లీపర్ బస్ రూ. 20,000/–; రామేశ్వరం యాత్ర: 16 జూన్, 20 డే, 13 రో, Ac స్లీపర్ బస్ రూ. 18,500/– @ 9676637578. NT-329241

**PLOT FOR SALE**



★టూరిజం హబ్! యాదాద్రి జిల్లా, ఆలేరు, కొలనుపాకలో ప్రీమియం ఓపెన్ ప్లాట్స్ అతి తక్కువ ధరలకే కలవు. EMI Option కూడ కలదు. 9550909151. NT-331084




**PLOT FOR SALE**

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-330671

★*గజం: 2,499/- రూ.కే విజయవాడ హైవే* నార్కట్‌పల్లి దగ్గర అద్భుతమైన ఫామ్‌ల్యాండ్ వెంచర్‌లో 1210 గజాల ప్లాట్లు కలవు. సంప్ర: 6300892319. NT-336413

**HMDA PLOTS**

★HMDA, RERA అప్రూవ్డ్ ORR Exit No. 10, బండరావిరాల (తారామతిపేట్) 100 Ft. Road Facingలో Premium Villa Plots, స్పాట్ రిజి॥, బ్యాంక్ లోన్స్. 8464919899. NT-336402

**WANTED**



★ప్రముఖ కంపెనీలో పని చేయుటకు "సేల్స్ మేనేజర్లు" మరియు "Accountants" (అకౌంటెంట్లు) కావలెను. Qualification: Degree / MBA, Salary: 20,000 + Incentives + Petrol Allowance. Contact: 8096403602. NT-330861

★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్స్, డోర్ 2 డోర్ యువతీ/యువకులు కావలెను. జీతం: 25 వేలు. ఫోన్: 7670867600. NT-325301

**CHANGE OF NAME**

★I, KAVITA SINGH, D/o. Kailash Mahendranath Singh, R/o. Flat No. 401, Garudadri SVR Mansion, Road No. 4, Janardhan Hills, Gachibowli, Hyderabad-500032, Telangana, have Changed My Name as KAVITA KAILASH SINGH for all My future purposes. NT-330685

**CHANGE OF NAME**

★I, ASHA JYOTHI is Legally Wedded Spouse of Army No: 2609644L, Rank: HAV, Name: BAIRUSETTI RAVI, Residing at H.No. 5-3-138, Employees Colony, Yapral, Medchal-Malkajgiri, Sec-bad, TS-500 087, have Changed My Name from ASHA JYOTHI to BAIRISETTY ASHA JYOTHI (Date of Birth: 27-06-1987) vide Affidavit No. U043896, Dated 20-03-2025 before by M.Rajender Kumar, Advocate-Notary, Secunderabad, T.S. NT-Sai Ram

★I, BARLI AKHIL PATNAIK, S/o. B.Krishna Patnaik, Age: 29 yrs., Occ: Job, R/o. Plot No. 64, 2nd Floor, Gana Sai Nilayam, Enginner's Enclave, Chandanagar, Hyd-050, T.G., do hereby inform that in My Aadhar Card & Pan Card My Name mentioned as BARLI AKHIL PATNAIK. And as per My Higher Secondery Certificate My Name mentioned as PATNAIK BARLISAIAKHIL BKPATNAIK. Hence, I request to consider in Records My Name as BARLI AKHIL PATNAIK. NT-000000

**LOST**

★I, SUDHA ARVIND, W/o. Arvind Siddapuram, R/o. 502, Laxmi Jewels, Gangasthan, Doolapally, Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District, Hyderabad-500 100, have Lost My Original Passport (Named as SUDHA CHANDRIKA, Passport No: B2950879), while travelling from Kompally to Doolapally on 08-01-2025 at 11 A.M. If found, Call: 7019933070. NT-1929

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- ప్రతి అదనపు లైనుకు రూ.75/-

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205